ప్రజాశక్తి

శుక్రవారం 14 మార్చి 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ఐక్యతతో పోరాడి
వాడరేవు హార్బర్ సాధించుకుందాం

- మత్స్యకారులకు అండగా సిపిఎం
- పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-చీరాల

సముద్రంలో మత్స్యకార వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న వాడరేవు మత్స్యకారుల చిరకాల కోరిక హార్బర్ అని, అందరూ ఐక్యతతో కలసికట్టుగా పోరాటం చేసి హార్బర్‌ను సాధించుకుందామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. గురువారం వాడరేవు సముద్రపు తీరాన ఫిషింగ్ సెంటర్ వద్ద సిపిఎం చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్ బాబురావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ అధ్యక్షతన మత్స్యకారులతో హార్బర్ నిర్మాణంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మత్స్యకారుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. పోరాటాలతో మాత్రమే హార్బర్ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేటపైన ఆధారపడిన మత్స్యకారులకు మాత్రం అప్పులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. హార్బర్ నిర్మాణం జరిగితే కోల్డ్‌స్టోరేజ్‌లు వస్తాయని, అప్పుడు సముద్ర సంపదను దళారులతో సంబంధం లేకుండా మత్స్యకారులు అందరూ చేపలను కోల్డ్‌స్టోరేజ్‌లో దాచుకొని వారికి నచ్చిన ధరలకే అమ్మకాలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. హార్బర్‌కు అనుసంధానంగా వ్యాపార, ఇతర జీవనోపాధులు పెరిగి వాడరేవు తీర ప్రాంతం ఎంతో అభివద్ధి చెందుతుందన్నారు. అనేకమందికి ఉపాధి చేకూరుతుందన్నారు. చీరాల ప్రాంతంలో ఐటిసి తప్ప ఇంతవరకు ఏ ఇండస్ట్రీ రాలేదన్నారు. పరిశ్రమల కోసం రాజకీయ నాయకులు కూడా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. వాడరేవు సముద్ర తీరంలో 7 వేల మందికి పైగా ▶ 2లో

జిల్లా సమస్యలపై
అసెంబ్లీలో గళమేది?

- సమావేశాలకు దూరమైన ప్రతిపక్షం
- గత ప్రభుత్వంపై విమర్శలకు, తమ ప్రభుత్వ కార్యక్రమాల వెల్లడికే పాలకపక్షం పరిమితం
- జిల్లా ఆర్థిక అవసరాలపై కనిపించని స్పష్టత
- సిఎం చంద్రబాబు జిల్లాకు వచ్చి.. వెళ్లినా అదే తీరు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గత నెలాఖరు నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. బడ్జెట్‌లో జిల్లాకు మొండిచేయి చూపారు. సాగునీటి ప్రాజెక్టులు మొదలు ఇతర కీలక రంగాలకు నిధులు పెద్దగా లేవు. దీనిపై అన్ని పార్టీలు తమ వైఖరి వెల్లడించాయి. పాలకపక్ష నేతల్లోనూ నిధులు ఇవ్వలేదనే అసంతృప్తి ఉంది. తమ పార్టీ అధికారంలో ఉన్నందున వాళ్లేమీ మాట్లాడలేని పరిస్థితి కొనసాగుతోంది. కనీసం ప్రతిపక్షం నుంచి జిల్లాలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలైనా సభకు వెళ్లి గళం విప్పుతారా? అంటే ఏమీ లేదు. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే కారణాన్ని చూపి ఆ పార్టీ అధినేత జగన్‌తో పాటు గెలిచిన ఎమ్మెల్యేలు కూడా సభకు వెళ్లడం లేదు. జిల్లా నుంచి గెలిచిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ అసెంబ్లీకి వెళ్లకుండా బయటే ఉండిపోయారు. దీని వల్ల ఎవరికి నష్టమన్నదీ ఆ పార్టీ నేతలు ఆలోచించాలి. తమ కర్తవ్యానికి దూరంగా ఉంటున్నారనే విషయం సుస్పష్టం. ప్రజల తరపున మాట్లాడే ప్రతిపక్షమే సభలో లేనప్పుడు అంతా ఏకపక్షంగానే సాగడం సహజం. ఇప్పుడు ఇదే జరుగుతోంది. ప్రతిపక్షం దూరంగా ఉంది.

సభలో పాలకపక్ష జపమే వినిపిస్తోంది. మాట్లాడుతున్న మంత్రులు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను చెప్పుకుంటున్నారు. అందులో తప్పు లేదు. వారి పాత్ర వాళ్లు పోషిస్తున్నారు. గత ప్రభుత్వ తప్పిదాలేనంటూ విద్యుత్ భారాలు మొదలు అన్ని రకాల వైఫల్యాలను వైసిపికి అంటగడుతున్నారు. ఇది తప్పు అని చెప్పుకోవడానికి సభకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు రావడం లేదు. దీంతో వాళ్లు చేసింది నిజంగా తప్పేనా? అనే సందేహమే కాకుండా నిజమేనా? అనే అనుమానాలూ జనంలో ఉన్నాయి. ట్రూఅప్ ఛార్జీల పాపం వైసిపిదేనంటూ జిల్లాలో ఎమ్మెల్యేలు కూడా సభలో దాడి చేస్తున్నారు. దీనికి వైసిపి నుంచి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేదు. సభకే వెళ్లనప్పుడు అక్కడ జరిగే చర్చలకు దూరంగా ఉన్నప్పుడు వీరి పాత్ర ప్రశ్నార్థకంగా మారింది. దీని వల్ల వైసిపికే నష్టం. ఎందుకంటే పాలకపక్షం నుంచి చేస్తున్న ఆరోపణలను మోయాల్సి వస్తుంది. ఒక వేళ సభలో ఎదుర్కోవాలంటే వెళ్లాలి. అందుకు సిద్ధంగా లేరు. మరో వైపు రోజూ తమకు తామే మాట్లాడుకోవడం పాలకపక్ష నేతలకూ బోరుగానే ఉందనే చర్చ సాగుతోంది. అయితే కూటమి ప్రభుత్వం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు గత ప్రభుత్వ వైఫల్యాలపై సభలో గళం విప్పుతున్నారు. మంత్రి డోలా వీరాంజనేయ స్వామితో పాటు గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు ముత్తుమల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తదితరులు విద్యుత్‌భారాలపై మాట్లాడుతూ వైసిపిదే ఆ భారమని చెప్పారు. బయట వైసిపి నేతలు చేస్తున్న ఆరోపణలకూ సభ నుంచే గళం ▶ 2లో

బర్లీ పొగాకుకు ధర ఏదీ.? 8లో ▲



తహశీల్దార్ కార్యాలయం వద్ద
రైతు కుటుంబం నిరసన

- తమ భూమిని ఇతరులకు ఆన్‌లైన్ చేశారని ఆందోళన
- పోలీసులు కొట్టడంతో రైతుకు గాయాలు


ప్రజాశక్తి-పొదిలి

ఇతరులకు ఆన్‌లైన్ చేసిన తమ భూమిని మార్చాలంటూ పొదిలి తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు కుటుంబం నిరసన తెలిపిన ఘటన గురువారం జరిగింది. నందిపాలెం గ్రామానికి చెందిన కుందూరు వెంకట సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు లక్ష్మిరెడ్డి గురువారం పొదిలి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తమ పొలాన్ని గతంలో వేరే వాళ్లకు అక్రమంగా ఆన్‌లైన్‌లో ఎక్కించారని తహశీల్దార్ కృష్ణారెడ్డికి తెలిపారు. తహశీల్దార్ మాట్లాడుతూ సంబంధిత డాక్యుమెంట్ వివరాలతో రావాలని రైతులకు సూచించారు. దీంతో రైతులు రెవెన్యూ కార్యాలయంలో బైటాయించి.. నిరసన తెలిపారు. రైతుల నిరసనపై పోలీసులకు రెవెన్యూ సిబ్బంది సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన విరమించాలని రైతులకు చెప్పారు. రైతులు అందుకు



లక్ష్మిరెడ్డిని లాక్కెళుతున్న పోలీసులు

అంగీకరించలేదు. అక్కడ నుంచి వెళ్లేది లేదని భీష్మించారు. పోలీసులు వారిని బలవంతంగా స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఓ కానిస్టేబుల్ లాఠీతో కొట్టడంతో రైతు వెంకట సుబ్బయ్యకు రక్త గాయాలయ్యాయి. లక్ష్మిరెడ్డిని పోలీసులు తహశీల్దార్ కార్యాలయం నుంచి లాక్కుంటూ తీసుకెళ్లి... జీప్‌లో ఎక్కించి.. స్టేషన్‌కు తరలించారు. గాయపడిన రైతు వెంకట సుబ్బారెడ్డిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. ఈ ఘటనపై తహశీల్దార్ ▶ 2లో



అసెంబ్లీలో గళమేదీ.?

(మొదటిపేజీ తరువాయి)

వినిపిస్తున్నారు. అందులో పాలకపక్షం సఫలీకృతమవుతోంది. వైసిపి సభకు వెళ్లనందున పాలకపక్షం చేస్తున్న ఆరోపణలకు బాధ్యత వహించాల్సి వస్తోంది. సభ తీరు ఇలా నడుస్తోంది. ఫలితంగా జిల్లాలో ఆర్థిక అవసరాలు, సమస్యలపై ఇటు ప్రతిపక్షం గానీ, అటు పాలకపక్షం గానీ నోరువిప్పడం లేదు. వెలిగొండకు నిధులు కేటాయించకపోయినా ఎవరూ మాట్లాడలేదు. ఇతర ప్రాజెక్టులకు అరకొరగానే చూపారు. దీన్ని ప్రస్తావించే పరిస్థితి లేదు. అనేక శాఖల్లో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి నిధులు కేటాయించాలని కోరేదెవరు? అంటే ప్రశ్నార్ధకంగానే మారింది. సిఎం చంద్రబాబు మార్కాపురం వచ్చినా వెలిగొండ, మార్కాపురం జిల్లాపై గతంలో చెప్పిన మాటలే మళ్లీ చెప్పి వెళ్లారు. జిల్లా అవసరాలపై కనీసం గట్టిగా ఆయన్ను అడిగే సాహసం కూడా ఇక్కడ ఎవరూ చేయలేకపోయారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. వాటిపై సభలో అడిగేందుకు ప్రతిపక్షం లేకుండా పోయింది. పరీక్షల సమయంలో యువత పోరు పేరుతో వైసిపి నేతలు ఫీజుల పోరాటం అంటూ మొక్కుబడిగా జిల్లా కేంద్రాల్లో కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఫీజులు వాస్తవంగా గత ప్రభుత్వం నుంచే బకాయిలు ఉన్నాయి. ఇవేకాకుండా ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకూ ఆపారు. ఇప్పుడూ సకాలంలో ఇవ్వడం లేదు. వీటిపై పాలకపక్షం, ప్రతిపక్షం ఒకరిపై ఒకరు గణాంకాలతో ఆరోపణలు చేసుకుంటున్నారు. ఏదేమైనా అసెంబ్లీకి ప్రతిపక్షం దూరంగా ఉండటం వల్ల జిల్లాకు నష్టం తప్ప లాభం లేదని గుర్తించాలి.

ఐక్యతతో పోరాడి..

వాడరేవు హార్బర్ సాధించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

మత్స్యకారులు ఉన్నారని, హార్బర్ నిర్మాణం వల్ల వీరి జీవన ఉపాధి మెరుగుదల అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం షాపులపై కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ఆదాయం వస్తుందని, ఆ నిధులను మత్స్యకారుల అభివద్ధికి కేటాయించాలని అన్నారు. మత్స్యకారులకు భృతి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, తక్షణమే వారికి భతిని అందించాలన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, వారి పోరాటానికి అండగా సిపిఎం ఉంటుందన్నారు. హార్బర్ సాధన పోరాట కమిటీ ఏర్పాటు చేసి.. దశలవారీ పోరాటాలతో హార్బర్ నిర్మాణాన్ని సాధించుకుందామని చెప్పారు. అందుకోసం మత్స్యకారులందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు ధోని కనకరాజు, ఓ.ఏసు, గంగిరి ఏసుబాబు, అజ్జిలి సత్తిబాబు, దోనీ శ్రీను, చాపల గాలి, ఎజ్జల బాబ్జీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతు కుటుంబం నిరసన

(మొదటిపేజీ తరువాయి)

ఎంవి.కృష్ణారెడ్డిని వివరణ కోరగా సమగ్ర సమాచారం వివరాలతో రావాలని రైతులకు చెప్పి.. తాను ఒంగోలు కలెక్టరేట్‌కు వెళ్లానన్నారు. తరువాత అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని వివరించారు.

రేపు జాబ్ మేళా

ప్రజాశక్తి-గిద్దలూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ శనివారం పట్టణంలోని శ్రీ సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గోపవరం రంగస్వామి రెడ్డి తెలిపారు. పది నుంచి పీజీ వరకు చదివి 19 నుంచి 30 ఏళ్లలోపు జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బోయపాటి వెంకటరావు తండ్రి వెంకటేశ్వర్లు (పోతురాజు), వయస్సు 70సం.లు, డోర్.నెం.48-1-1-146/3, రంగుతోట, ఒంగోలు టౌను, ప్రకాశంజిల్లా. అను నేను తెలియజేయునది ఏమనగా నా పేరుతో ఒంగోలు సబ్ రిజిస్టార్ వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన 1వపుస్తకం, 871 వాల్యూం, 198ల201 పుటలలో దస్తావేజు నెం.776/1981 గల ఒరిజినల్ దస్తావేజును తేది 04.03.2025 న తీసుకొని నేను కమ్మపాలెం నుండి రంగుతోట లోకి ఇల్లు మారే క్రమంలో నా డాక్యుమెంటు ఎక్కడో పడిపోయినది. సదరు ఒరిజనల్ డాక్యుమెంటు కోసం చుట్టుపక్కల అంతా వెతికినను దొరకలేదు కావున నా ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
బోయపాటి వెంకటరావు
తండ్రి వెంకటేశ్వర్లు (పోతురాజు)
రంగుతోట, ఒంగోలు
సెల్ నెంబర్:9948010662

PAS PORT పోయినది

బొమ్మశెట్టి కిషోర్ కుమార్ అను నేను ఒంగోలు బస్టాండ్ నుండి నెల్లూరు బస్టాండ్‌కు బైక్ మీద వెళ్ళేటప్పుడు నా యొక్క PAS PORTపోయినది PAS PORT.NO : JO 661764 అను ఎవరికైనా దొరికిన యెడలఈ క్రింది ఫోన్‌నెంబర్‌కి తెలియజేయ గలరు

Cell No : 9948279882

నోటీసు

అండర్ ఆర్డరు 39 రూల్స్ 1 & 2 ఆఫ్ సి.పి.సి.
పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.211/2025
ఐ.ఎ.నెం.17/2024,18/2024,19/2024
ఓ.ఎస్.నెం.59/2018

బోడిపోగు ప్రభుదాస్ ... పిటిషనర్/వాది
వర్సెస్
బోడిపోగు కొండలరావు వగైరాలు
.. రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు

20వ రెస్పాండెంట్ : బోడిపోగు సువార్తమ్మ
భర్త లేట్ కొండలరావు హిందువు,
వయస్సు 52 సం.లు, కూలి
సాకిన్: కూచిపూడి గ్రామం, మద్రిపూడి మండలం,
ప్రకాశం జిల్లా.

21వ రెస్పాండెంట్ : బోడిపోగు ప్రభుకుమార్
తండ్రి లేట్ కొండలరావు, హిందువు,
వయస్సు 32 సం.లు, కూలి
సాకిన్: కూచిపూడి గ్రామం,
మద్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషను పరిహారములు పొందగోరి వాది మీ పైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేదీ:25-03-2025న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 25-03-2025

ఇట్లు
బోడిగారి వెంకటేశ్వర్లు
వాది తరపు అడ్వకేట్
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9985436688

GENERAL NOTICE
IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE [SENIOR DIVISION] COURT BAPATLA.
I.P. No.1/2025

Between:
Guggilam Murali Babu,
S/o Ram Mohan Rao,
Aged about 56 years, Hindu,R/oDoor No.280, Street No.100, T.S.Y,
Thurpu Satram, Bapatla Town and Mandal,Bapatla District ....Petitioner
And
1) Valiveti Lakshmi Narayana,
S/o. Ajay Babu,Aged about 33 years,
Hindu,R/o Chinnavadlapudi Village,Mangalagiri Mandal,
Guntur District.
2) Gandikota Venkaiah
S/o. Nageswara Rao, Aged about 43 years, Hindu, Finance Business & Cultivation, R/o. Jillelamudi Village,Bapatla Mandal, Bapatla District.
Respondents

పై నెంబరు పిటీషన్‌లో పిటిషనర్ అయిన గుగ్గిలం మురళి బాబు, తండ్రి: రామ్ మోహన్‌రావు గారు రెస్పోండెంట్స్ దగ్గర అప్పులు తీసుకుని యున్నారు. ఆఅప్పులు తీర్చలేక పైకోర్టులో డెటార్ ఐ.పి (అనగా దివాళా పిటీషన్) దాఖలు చేసుకుని ఉన్నారు. ఇంకా ఎవరైనా గుగ్గిలం మురళి బాబుకు అప్పులు ఇచ్చియున్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది.24-03-2025న ఉదయం 10:30ని.లకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో పిటీషనర్ కోరిన విధంగా శ్రీ కోర్టు వారు తీర్మానం చేసెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్యులతో //

వాయిదా తేది : 24-03-2025

ఇట్లు,
Ch.దయారత్నం,
సెల్ : 8074857876..
S.అరుణలతకుమారి
సెల్ : 7799142837.
న్యాయవాదులు, గుంటూరు.

PAS PORT పోయినది

బొమ్మిశెట్టి ప్రతిమ కుమారి అను నేను ఒంగోలు బస్టాండ్ నుండి నెల్లూరు బస్టాండ్ కు బైక్ మీద వెళ్ళేటప్పుడు దారిలో PAS PORT పోయింది PASPORT.NO:JO 661108 అను ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్‌నెంబర్ తెలియజేయ వలెను

Cell No : 9948279882

పొగాకు కిలో రూ.280

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రంలో గురువారం జరిగిన వేలంలో యథావిధిగా పొగాకు కిలో ఒకటికి అత్యధిక ధర రూ.280 పలికింది. చిలంకూరు క్లస్టర్ పరిధిలో గల రైతులు 132 పొగాకు బేళ్లను వేలానికి తీసుకొచ్చారు. వీటిలో 85 బేళ్ల విక్రయాలు జరిగాయి. 47 పొగాకు బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కనీస ధర రూ.270 పలికింది. సరాసరి ధర రూ.277.91 లభించింది. వేలంలో 10 కంపెనీలు పాల్గొన్నాయి. వేలాన్ని వేలం నిర్వహణ అధికారి ఎం రవికాంత్ పర్యవేక్షించారు.

భారత ప్రభుత్వం
भारतसरकार
पर्यावरण, वनएवंजलवायुपरिवर्तनमंत्रालय
పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ
ప్రాంతీయ కార్యాలయం, చెన్నై (ఉపకార్యాలయం - విజయవాడ)
గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ - 520010, ఆంధ్రప్రదేశ్
ఈ-మెయిల్: iro.vijayawada-mefcc@gov.in, ప్రాంతీయ కార్యాలయం, చెన్నై

Online Proposal No.: FP/AP/OTHERS/463786/2024 **Dated: 01/01/2025**

టూ:

ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణం, అటవీ, విజ్ఞాన & సాంకేతిక శాఖ నుండి జారీ చేయబడిన పత్రం.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణం, అటవీ, విజ్ఞాన & సాంకేతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి, అమరావతి, గుంటూరు జిల్లా – 522503.

ప్రతిపాదన: అటవీ భూభాగం 0.03 హెక్టార్లు విస్తీర్ణంలో, 211 & 212 నంబరు విభజనలలో, మార్కాపురం రిజర్వ్ ఫారెస్ట్ (RF), పుల్లలచెరువు బీట్, వై. పాలెం పరిధి, ప్రాజెక్ట్ టైగర్ డివిజన్, మార్కాపురం వద్ద మొబైల్ టవర్ నిర్మాణం కోసం భూ మంజూరు చేయాలని ప్రతిపాదించబడింది. ఈ మొబైల్ టవర్ ద్వారా ఎమ్‌హెచ్‌ఏ గుర్తించిన ప్రదేశాలలో, వామపక్ష అగ్రహరిత ప్రాంతాలలో (LWE-II) 4G ఆధారిత మొబైల్ సేవలను అందించనున్నారు. ఇది ప్రకాశం జిల్లాలోని పుల్లలచెరువు మండలం, గారపెంటా గ్రామంలో అమలు చేయనున్నారు. ఈ భూమి మంజూరు భారతి ఎయిర్‌టెల్ లిమిటెడ్, గురుగ్రామ్, హర్యానా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్‌కు లబ్ధి చేకూరుస్తుంది.

అనుమతి వివరాలు: 2024 ఏప్రిల్ 26న పారివేశ్ 2.0 ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ముందస్తు అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనను సమర్పించింది. 1980 నాటి వన (సంరక్షణ & సంరవర్ధన) చట్టంలోని సెక్షన్ 2(1) ప్రకారం ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం 2024 మే 14న ప్రాథమిక అనుమతి ఇచ్చింది. 2024 డిసెంబర్ 23న పారివేశ్ 2.0 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించిందని నివేదించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పూర్తిగా పరిశీలించిన అనంతరం, వన (సంరక్షణ & సంరవర్ధన) చట్టం, 1980 సెక్షన్ 2(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం తుది అనుమతిని మంజూరు చేస్తోంది. ఈ భూమి భారతి ఎయిర్‌టెల్ లిమిటెడ్, గురుగ్రామ్, హర్యానా ప్రాజెక్ట్ మేనేజర్‌కు కేటాయించబడింది, అయితే కొన్ని షరతులతో ఇది అమలులోకి వస్తుంది.

1.సాధారణ షరతులు

వ.నెం	షరతులు
1.1	మళ్లించిన అటవి భూమి యొక్క చట్టపరమైన స్థితి మారదు.
1.2	ఈ అనుమతి కింద మార్పిడి కాలం, యూజర్ ఏజెన్సీకి లీజుకు ఇచ్చిన కాలం మరియు ప్రాజెక్ట్ కాలంలలో ఏది తక్కువైతే ఆ కాలంలోనే ముగుస్తుంది.
1.3	ప్రాజెక్ట్ పనిని నిర్వహించడానికి నిర్మాణ సామాగ్రి రవాణా కోసం అటవీ ప్రాంతంలో ఆదనపు లేదా కొత్త మార్గాలు నిర్మించబడవు.
1.4	ప్రాజెక్టు కోసం ఉపయోగించబడిన మొత్తం అడవి విస్తీర్ణం 0.03 Ha మించకూడదు
1.5	అటవీ భూమిలో పనివాళ్ల కోరకు శ్రామిక శిభిరం స్థాపించకూడదు.
1.6	యూజర్ ఏజెన్సీ, ప్రాజెక్ట్ స్థలంలో పనిచేస్తున్న శ్రామికులు మరియు సిబ్బందికి ప్రాథమికంగా ప్రత్యామ్నాయ ఇంధనాలకు అందిచాలి. తద్వారా సమీప అటవీ ప్రాంతాలకు ఎలాంటి నష్టం మరియు ఒత్తిడి జరగకుండా ఉండాలి.
1.7	అటవీ భూమిని ప్రతిపాదనలో పేర్కొన్న ఉద్దేశ్యానికి తప్ప ఇతర ఏదైనా ఉద్దేశ్యానికి ఉపయోగించరాదు.
1.8	కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా లే అవుట్ ప్లానును మార్చకూడదు.
1.9	మళ్లింపునకు ప్రతిపాదించిన అటవీ భూమిని, కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితిలోనూ ఏదైనా ఇతర సంస్థ, శాఖ లేదా వ్యక్తికి బదిలి చేయకూడదు.
1.10	పక్కన ఉన్న ప్రాంతంలోని వృక్ష జాతులు మరియు జంతుజాతులకు ఎటాంటి నష్టం జరగకూడదు.
1.11	సంబంధిత DFO గారు, తమ పర్యవేక్షణలో, ప్రతిపాదిత స్థల పరిసరాలలోని అటవిలో ఎటువంటి ప్రతికూల ప్రభావం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలి.
1.12	పైన నివేదించిన షరతులను పాటిస్తున్నట్లుగా, యూజర్ ఏజెన్సీ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం మార్చి చివరిలో నివేదిక సమర్పించాలి.
1.13	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని చట్టంల యొక్క నియమావళి, నియమనిబంధనలు, హైకోర్టు ఉత్తర్వు(లు), మరియు (NGT) ఉత్తర్వు(లు) ఏమైనా కాలానుగుణంగా ఉంటే వాటికి యూజర్ ఏజెన్సీ లోబడి ఉండాలి.
1.14	అటవి మరియు వన్యప్రాణుల సంరక్షణ, రక్షణ మరియు అభివృద్ధి కొరకు, పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, అవసరమైనప్పుడు ఇతర షరతులను నిర్ధేశించవచ్చు.
1.15	అటవీ హక్కుల చట్టం, 2006, పాటించవలసిన షరతులు, ఏవైతే వన (సంరక్షణ & సంవర్ధన) చట్టం, 1980 నియమాలు / మార్గదర్శకాల ద్వారా విధించబడినవో, వాటికి కట్టుబడి ఉండాలి.
1.16	పైన తెలిపిన ఏవైనా షరతులను ఉల్లంఘించినట్లయితే, అట్టి ఉల్లంఘన వన (సంరక్షణ & సంవర్ధన) చట్టం, 1980ను ఉల్లంఘనగా పరిగణించి చట్టం నియమాలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోబడును.

2. ప్రామాణిక షరతులు

వ.నెం	షరతులు
2.1	N/A

3. నిర్థిష్ట షరతులు

వ.నెం	షరతులు
3.1	యూజర్ ఏజెన్సీ ద్వారా 100 చెట్లను పెంచేందుకు (పర్యవేక్షించేందుకు) అవసరమైన ఖర్చును 'పరిహార అడవుల పెంపకం' కొరకై వసూలు చేయాలి. కంప్లయన్స్ రిపోర్టులో CA కొరకై గుర్తించిన స్థల వివరాలు పొందు పరచాలి.
3.2	మళ్లించబడుతున్న అటవీ భూమి KML మరియు CA కోసం గుర్తించిన స్థలం పూర్తివివరాలు E-Green Watch పోర్టల్‌లో Upload చేయాలి. మరియు దానినే GPS-IDతో సహా సమర్పించాలి.
3.3	DFO గారి సూచనలననుసరించి, మళ్లింపబడిన అటవీ భూమి సరిహద్దులను ప్రాజెక్టు ఖర్చులతో మార్క్ చేయాలి.

మీ నిబద్ధతతో
(బాలాజీ కరి)
అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(కేంద్రం)

ఇసుక అక్రమ తవ్వకాలు పరిశీలన

ప్రజాశక్తి- వేమూరు

వేమూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు మండలం గాజులంక పరిసర ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు లేకుండా జెసిబిలతో ఇసుక తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుకను తరలించడంతో భూగర్భ జలాలు ఉప్పుగా మారి పంట పొలాలు దెబ్బతింటున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. బాపట్ల జిల్లా పరిధిలోని గాజులంక పరిసర ప్రాంతం త పాటు నదీ గర్భంలో ఉన్న లంక గ్రామాలను ఆనుకొని కష్ణా జిల్లా వైపు ఉన్న పమిడిముక్కల మండలం పడమట లంకపల్లి పరిధిలో కూడా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, అందువల్ల తమ గ్రామాలకు ముప్పు పొంచి ఉందని, అక్రమ ఇసుక తరలింపుపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ గురువారం ఇసుక తవ్వకాలను పరిశీలించారు. ఫిర్యాదుదారుల సమక్షంలో ఇసుక తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలించారు. పడమట లంకపల్లి వైపు ఉన్న ఇసుక త్రవ్వకాల పై కష్ణా జిల్లా అధికారుల చర్యలు తీసుకోవాల్సి ఉందని మైనింగ్ శాఖ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ గ్రామస్తులకు వివరించారు. గాజులంక పరిసర ప్రాంతంలో జెసిబిలతో టిప్పర్లకు ఇసుకను నింపి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో మధు ఇన్ఫ్రా ఏజెన్సీ సంస్థ ఇసుక తవ్వకాలు జరుగుతున్నందున ఎలాంటి యంత్రాలు వినియోగించరాదని కూలీలతో మాత్రమే ఇసుకను లోడింగ్ చేయాలన్నారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే ప్రభుత్వం ద్వారా చేసుకున్న అనుమతులు రద్దు చేస్తామని ఆ సంస్థకు హెచ్చరికలు జారీ చేసినట్లు రాజేంద్రప్రసాద్ వివరించారు. పరిశీలన అంశాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన చెప్పారు.



ఇసుక తరలిస్తున్న టిప్పర్లు (ఫైల్)



ఇసుక తవ్విన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఇఒలు

బాలల నైపుణ్యాల వర్క్ షాపు

ప్రజాశక్తి -వేటపాలెం : మనోవికాసం– లోక్ కళాకార్ దివస్ పురస్కరించుకొని ఈనెల 11, 12,13 తేదీల్లో 'బాలల నైపుణ్యాల వర్క్ షాపు' నిర్వహించినట్లు ఎంఇఒలు జె.సుబ్బయ్య, ఐ.పురుషోత్తం తెలిపారు. అందులో భాగంగా వేటపాలెం మండల ప్రాథమిక పాఠశాల (ఒఆర్ఎస్)లో బాల,బాలికలకు చిత్రలేఖనం, చేతి రాత, వక్తత్వం , ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం ఎనిమిది పాఠశాలలకు బాల, బాలికలు పోటీల్లో పాల్గొనున్నట్లు వారు తెలిపారు. విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒఆర్ఎస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. మంజులాదేవి, ఉపాధ్యాయుడు కోడె శ్రీనివాసరావు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాపిల్ గ్రేస్, దేశాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.మల్లేశ్వరి, ఉపాధ్యాయులు శివకుమారి, డి. సరళ, జి.వెంకటేశ్వర్లు, బి. వెంకటేశ్వర్లు, బి. పద్మ పాల్గొన్నారు.

'స్వామిత్ర'పై శిక్షణ

ప్రజాశక్తి- చీరాల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్ స్థాయిలో స్వామిత్వ పై శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి కెఎల్. ప్రభాకరరావు స్వామిత్వపై అవగాహన కల్పించారు. స్వామిత్వ సర్వేలో టెక్నీకల్ అంశాలపై ప్రతి మండలానికి ముగ్గురు పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, నలుగురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో టీమ్‌ను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, మండల పరిషత్ విస్తరణ అధికారి ఎ.రామకష్ణ, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే మరియు మ్యాపింగ్ కోసం స్వామిత్వ కార్యక్రమం రూపొందించినట్లు రేపల్లె డిఎల్‌పిఒ శ్రీనివాసన్ తెలిపారు. స్వామిత్వ కార్యక్రమం ద్వారా మెరుగైన సాంకేతికత కూడిన సర్వే మరియు మ్యాపింగ్‌పై సిబ్బందికి గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ గ్రామాలలో సామాజిక ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడం, ఖచ్చితమైన భూ రికార్డులను అందించడం ద్వారా ఆస్తి వివాదాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'విజన్ బిల్డింగ్'పై శిక్షణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

స్థానిక మండల పరిషత్ సమావేశం హాల్‌లో మండల సమైక్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి అధ్యక్షతన విజన్ బిల్డింగ్‌పై గ్రామసంఘాల అధ్యక్షులకు మూడురోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ చిన్నసంఘాలు, గ్రామసంఘాలు క్రమం తప్పకుండా ప్రతినెలా సమావేశం నిర్వహించాలన్నారు. సమావేశాలలోనే సభ్యులు అందరికీ తెలిసేలా ఆర్థికలావాదేవీలు నిర్వహించాలన్నారు. లావాదేవీలు అన్నీ రికార్ధులలో పొందుపరచాలన్నారు. బడిఈడు పిల్లలు పాఠశాలలో ఉండేలా చూడాలన్నారు. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, చిన్నపిల్లలకు రక్తహీనత లేకుండా చూడాలన్నారు. అర్హత ఉన్న ప్రతిఒక్క పేద మహిళకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. మహిళలు తీసుకున్న ఎస్ హెచ్‌జి బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, ఎస్‌జిఎస్‌వై, విఆర్ఎఫ్ , ఉన్నతి, అన్నిరకాల రుణాలు సకాలంలో చెల్లించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న వడ్డీరాయితీని పొందాలన్నారు. అసంఘటిత రంఘాలలో పనిచేసే ప్రతి మహిళ ముందుజాగ్రత్త చర్యలులో భాగంగా పిఎంజెజెబివై, ఎస్‌బివై , లేబర్ ఇన్సూరెన్స్ నమోదు చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు హనోక్, రజినీ, నరేంద్ర, అకౌంటెంట్ శిరీషా, మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపిఎం శ్రీమన్నారాయణ

'స్కౌట్ అండ్ గైడ్స్'తో బంగారు భవిష్యత్తు

ప్రజాశక్తి - అద్దంకి

భారత స్కౌట్ అండ్ గైడ్స్ దినదినాభివృద్ధి చెందుతూ దాదాపుగా 72 దేశాలలో విద్యార్థినీ, విద్యార్థులను తీర్చిదిద్దుతున్న అతి పెద్ద స్వచ్ఛంద సేవా సంస్థ అని మేజర్ జనరల్ ఆఫ్ లార్డ్ బాడెన్ పాల్ తెలిపారు. తిమ్మాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులైన పి. గంగాధర్ ఆధ్వర్యంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ సంస్థ విద్యార్థులను సన్మార్గంలో పెట్టి దేశాభివృద్ధి ప్రగతి బాటలు వేసి యువతను తయారు చేసే కర్మాగారమని కొనియాడారు. స్టాఫ్ సెక్రటరీ వి. సుధాకర్ మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చునని తెలిపారు. స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంసెట్, ఇంజినీరింగ్ ప్రవేశంలో స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రత్యేక కోటా కేటాయించి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసిన స్కౌట్ మాస్టర్ మరియు గైడ్ కెప్టెన్ కుందా సుబ్బారావు, ఎస్‌కె. కాసింబియన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్ కుమార్, రామకష్ణ, శివయ్య, కెవి. సుబ్బారావు,, విజయలక్ష్మి, ప్రమీల,న శకుంతల, శారద, ద్వారకా, ధనలక్ష్మి , స్కౌట్ మాస్టర్ కె. సుబ్బారావు గైడ్ కెప్టెన్ ఎస్‌కె. మస్తాన్‌బి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు గంగాధర్



స్కౌట్ అండ్ గైడ్స్‌లో చేరిన విద్యార్థులు

లారీ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-బాపట్ల

రోడ్డు దాటుతున్న మహిళను లారీ ఢీకొనడంతో ఆమె అక్కడిక్కడే మృతిచెందారు.ఈ ఘటన బాపట్ల పాత బస్టాండ్ సెంటర్‌లో గురువారం చోటు చేసుకుంది. బాపట్ల ఎస్ఐ చంద్రావతి తెలిపిన వివరాల ప్రకారం.. పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన నెల్లూరి శేషమ్మ (55) బాపట్ల పట్టణం శంగార పురంలో ఉంటున్న తమ కుమార్తె వద్ద వస్తుంది. ఈ క్రమంలో బాపట్ల పాత బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతుండగా నెల్లూరు నుంచి పొన్నూరుకు ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహానిన పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రావతి తెలిపారు.

అదుపుతప్పి కారు బోల్తా ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి- పంగులూరు

అదుపుతప్పి కారు బోల్తా కొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారిపై జాగర్లమూడి వారిపాలెం ఫ్లైఓవర్ సమీపంలోనీ సురభీ డెయిరీ ఎదుట గురువారం చోటు చేసుకుంది. హైవే అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం...తిరుపతి నుండి విజయవాడ వైపు కారు వేగంగా వెళుతూ ఎదురుగా వెళుతున్న వాహనాన్ని ఢీకొని అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న కార్తీక్, హైమావతికి తీవ్ర గాయాలయ్యాయి. హిమజకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఒంగోలులోని సంఘమిత్ర వైద్యశాలకు తరలించినట్లు అంబులెన్స్ వైద్య సహాయకులు కోటేశ్వరరావు, మధుబాబు తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి- చీరాల

చీరాల మండలం బోయినవారిపాలెంవాద పంట పొలాలలో నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై ట్రైనీ డిఎస్‌పి అభిషేక్ ఆధ్వర్యంలో ఈపురుపాలెం ఎస్ఐ చంద్రశేఖర్ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.42,480 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- బాపట్ల

బాపట్ల పట్టణం తవ్వ కాలువ రోడ్డు మహాలక్ష్మి చెట్టు వద్ద నివాసముంటున్న అల్లూరు పూర్ణ అనే రాడ్ బెండింగ్ కార్మికుడు అనారోగ్యతో ఇటీవల మృతి చెందాడు. మృతుడది కుటుంబ సభ్యులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి మాట్లాడుతూ పేదరికం అనుభవిస్తూ అనారోగ్య బారిన పడిన కుమారుడిని కాపాడుకునేందుకు తల్లిదండ్రులు అప్పులు వైద్యం అందించినట్లు తెలిపారు. అయినప్పటికీ పూర్ణ మృతిచెందినట్లు తెలిపాడు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, పులిపాటి రాజు,బీమా కోటేశ్వరరావు, షేక్ సుభాని, యాశం రాజా రమేష్, బండ్రెడ్డి అంకమ్మరావు, తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు .


ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో టిడిపి నాయకులు

ఎమ్మెల్యేను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి -యద్దనపూడి

మండల పరిధిలోని వింజనంపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు తమ గ్రామంలోని సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టిడిపి రంగారావు, సుధీర్ తదితరులు ఉన్నారు.


సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి- కొల్లూరు

మండల పరిధిలోని రావికంపాడు గ్రామానికి చెందిన కష్ణమోహన్ ,సుభాష్ చంద్రబోస్, పెసర్లంక గ్రామానికి చెందిన శ్రీనివాసరావు, చిన్న పులివర్రు గ్రామానికి చెందిన ఆషా, కొల్లూరు గ్రామానికి చెందిన నాగలక్ష్మి, కోటిపల్లి గ్రామానికి చెందిన వెంకటలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.3,10,300 మంజూరయ్యాయి. బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా గురువారం చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న బహుజన ప్రజా సంఘాల నేతలు

బాధిత బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని ర్యాలీ

ప్రజాశక్తి - నగరం

అత్యాచారానికి గురైన బాలిక కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని బహుజన ప్రజాసంఘాల నేతలు కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు తహశీల్దారు కార్యాలయం వరకూ గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌ఠజ అట్రాసిటీ చట్టం ప్రకారంగా బాధిత కుటుంబానికి రూ.8 లక్షల నగదు, ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి గృహం నిర్మించాలన్నారు. ఐదు ఎకరాలు వ్యవసాయ భూమి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జిఆర్. భగత్ సింగ్, గిరిజన ఐక్యవేదిక కన్వీనర్ ఊసరపు వెంకటేశ్వర్లు, జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు, ఎరుకుల హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి నల్లమౌతం ధర్మేంద్ర, ఆదివాసి ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ శంకర్, ఆర్‌ఐపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య, గిరిజన నాయకుడు దేవరకొండ రాము, ఆదివాసి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇట్టా ధనకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నివేశన స్థలాలు లేక ఇబ్బందులు

ప్రజా చైతన్య యాత్ర బృందం వద్ద కాలనీ వాసుల ఆవేదన

ప్రజాశక్తి-బాపట్ల


బాపట్లలో స్థానికులతో మాట్లాడుతున్న సిహెచ్.గంగయ్య


కొల్లూరులో స్థానికులతో మాట్లాడుతున్న బొనిగల సుబ్బారావు

కనీస సౌకర్యాలు లేక, వివిధ సమస్యలతో గ్రామాల్లోని ప్రజలు సతమతమవుతున్నట్లు సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తెలిపారు. గ్రామాల్లోని సమ్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. మండల పరిధిలోని వెదుళ్ళపల్లి, వడ్డెర కాలనీ ,మాంటిసోరి కాలనీలో సిపిఎం నాయకులు ప్రజా చైతన్య యాత్ర గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. నివేశన స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాలు లేక అంధకారంలో కాలం గడుపుతున్నట్లు తెలిపారు. విషపురుగుల బెడదతో ఆందోళనకు గురుతున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో రైలు పట్టాలు ఉండడంతో వచ్చిపోయే రైలు శబ్దాలకు చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్యతో అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. గంత్యరం లేక మినరల్ వాటర్ కొనుగోలు చేసి దాహార్తిని తీర్చుకుంటున్నట్లు తెలిపారు. వెదుళ్ళపల్లిలో మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద అధికంగా ఉందన్నారు. జాతీయ రహదారి నిర్మాణ సమయంలో మురుగునీటి పారుదలను మళ్లించాలని విజ్ఞప్తి చేసినా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. ఇళ్ల స్థలాల సమస్య ఉందన్నారు. అర్హులైన వృద్ధులకు వద్దాప్య పెన్షన్లు రావడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండయ్య, సుభాషిణి, శరత్ ,కె.నాగేశ్వరరావు ,సాయిబాబు రెడ్డి, రమణారెడ్డి, స్పందన, కాలనీల ప్రజలుపాల్గొన్నారు.

కొల్లూరు : సమస్యల పరిష్కారానికే ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కమిటీ సభ్యుడు బొనిగల సుబ్బారావు తెలిపారు. కొల్లూరు కేటీ కాలనీలో రెండో వార్డు పరిధిలో గురువారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ప్రజలతో మాట్లాడివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీ గ్రామానికి దూరంగా ఉండటంతో నిత్యం లోల్టేజీ సమస్య తలెత్తుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు. దోమలు విపరీతంగా ఉండడం వలన రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు ఇవ్వాలని కోరారు. రేషన్ షాపులు ద్వారా కందిపప్పు ఇవ్వాలన్నారు. డ్రైనేజీని నెలకి ఒకటి రెండుసార్లు మాత్రమే శుభ్రం చేయడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో ప్రకటించిన విధంగా ప్రతి మహిళకు నెలకు రూ.1.500 రూపాయలు ఇవ్వాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాయాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు బాపట్ల వెంకటేశ్వరమ్మ, సుశీల ,వైదేహి, తులసి, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : డిఇఒ

ప్రజాశక్తి - బాపట్ల



ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 103 కేంద్రాలలో 16,799 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాను న్నట్లు డిఇఒ పురుషోత్తం తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఇఒ మాట్లాడారు. జిల్లాలో మొత్తం 16,799 పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. అందులో బాలురు 8,482 మంది, బాలికలు 8,317 ఉన్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొనేలా ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. సి సి కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


పరీక్ష సామగ్రి అందజేస్తున్న రోటరీ సభ్యులు

పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి - పర్చూరు

పదో పరీక్షలకు హాజరయ్యే ఐదుపాఠశాలల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షల సామగ్రి అట్టలు, పెన్నులు, పెన్సిల్, ఎరైజర్స్ గురువారం పంపిణీ చేశారు. రోటరీ సభ్యుడు నర్రా వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి లక్ష్మీ సుధా ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందజేసినట్లు రోటరీ సభ్యులు తెలిపారు. అన్నంబొట్లవారిపాలెం, అడుసుమల్లి, వీరన్నపాలెం, చెరుకూరు, పర్చూరు వైఆర్.హైస్కూలలో పదో తరగతి చదువుతున్న 190 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసినట్లు వారు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సామగ్రిని సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని కోరారు. పరీక్షలు ప్రణాళిక బ్ధంగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్‌ఛార్జి అధ్యక్షుడు పాబోలు వెంకన్న, సెక్రటరీ కోమటి ఆంజనేయులు, సభ్యులు నాగుబైరు శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రం, దోప్పలపూడి శేషు బాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్చూరు, బోదవాడ

ఎత్తిపోతల పథకాలు పరిశీలన

ప్రజాశక్తి-పర్చూరు


ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతుల కోసం ఏర్పాటు చేసిన వెంకటేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రానున్న రోజుల్లో వినియోగంలోకి తీసుకురానున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. పర్చూరులో వెంకటేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, బోడవాడలోని నివేదిత లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను టిడిపి నాయకులు, విశ్రాంత ఇంజినీరు సత్యనారాయణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది వందల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో పర్చూరులో వెంకటేశ్వర లిఫ్ట్ఇరిగేషన్ స్కీంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 400 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో బోడవాడలో నివేదిత లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెంకటేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మరమ్మతులకు నోచక చాలా కాలంగా వినియోగంలో లేకపోవడంతో చిల్ల చెట్లతో నిండిపోయినట్లు తెలిపారు. లక్షలాది రూపాయల విలువైన విద్యుత్ మోటార్లు చోరీ గురైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో వినియోగంలో లేని లిఫ్ట్ ఇరిగేషన్ల మరమ్మతులకు స్థానిక ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అందులో భాగంగా విశ్రాంత ఇంజనీర్ ఎంవై.సత్యనారాయణ ఆధ్వర్యంలో స్కీములను పరిశీలించి అంచనాలు రూపొందించి నివేదికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ షంషుద్దిన్, ఆకుల శ్రీనివాసరావు, కొల్లా బుల్లిబాబు, గడ్డిపాటి శ్రీనివాసరావు, రైతులు తులసి శంకర్, వెలగా శ్రీనివాసరావు, కోట మధు, తులసి సాంబయ్య, ఆచంట సుబ్బారావు, శిరిగిరి నాగేశ్వరావు, శంగవరపు కోటేశ్వరరావు, మహేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- చెరుకుపల్లి

ఎపి గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలనిజిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. పురుషోత్తం గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి 80 సీట్లు, ఆరు, ఏడు ఎనిమిది తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 31లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిఇఒ కార్యాలయం వద్ద ఏపీ ఆర్‌జె సి, డిసి క్యాట్, ఏపీ ఆర్‌ఎస్ క్యాట్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కె.మాధవి, కావూరు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నాగమణి పాల్గొన్నారు.

హోలీ సందర్భంగా పటిష్ట బందోబస్తు

ఎస్పీ తుషార్‌డూడీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి జిల్లా ప్రజలకు సూచించారు. శుక్రవారం నాడు హోలీ సందర్భంగా గురువారం జిల్లా ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రదేశాలలో, దేవాలయాల వద్ద మసీదుల వద్ద పోలీస్ పికెట్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు. అత్యవసరంగా పోలీస్ సహాయం కావలసి ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100, 112కు లేదా స్థానిక పోలీసులకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంటాయని తెలిపారు.

ఆస్తి పన్ను పెంపుదలను ఉపసంహరించుకోవాలి

పట్టణ పౌర సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఏప్రిల్ ఒకటి నుంచి తలపెట్టిన 15 శాతం ఆస్తి పన్ను పెంపుదలను తక్షణమే నిలిపివేయాలని పట్టణ పౌర సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆస్తి పన్ను పెంచుతూ నిర్దేశించిన మునిసిపల్ సవరణ చట్టం 44/2020 రద్దు చేయాలని గురువారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆస్తి, అద్దె విలువలపై ఆస్తి పన్ను మదింపు చేసే విధానాన్ని మారుస్తూ ఆస్తి కాపిటల్ విలువపై ఆస్తి పన్ను మదింపు చేసే విధానాన్ని తీసుకొచ్చిందని, ఈ విధానాన్ని సమీక్షిస్తామని ఎన్నికల సందర్భంగా టిడిపి ఇచ్చిన వాగ్ధానం నిలుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై సమీక్షించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి 0.25 శాతం అదనపు అప్పుకు అనుమతి పొందడం కోసం ఈ చట్ట సవరణ చేశారని, ఒకసారి అప్పు పొందడం కోసమే ప్రజలపై శాశ్వత భారాన్ని మోపే చట్ట సవరణలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల్లో కూటమిచ్చిన వాగ్దానం మేరకు ఆస్తి పన్ను పెంపుదలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

తప్పిన పెను ప్రమాదం

- స్కూల్ బస్సును వెనుక నుంచి ఢీకొన్న టిప్పర్
- ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలు
- స్కూల్ బస్సులో 40 మంది విద్యార్థులు



స్కూల్ బస్సు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో టిప్పర్ లారీ రివర్స్ చేస్తుండగా స్కూలు బస్సును ఢీకొన్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. మూలగుంటపాడులో ఉన్న సెయింట్ జోన్స్ పేరుతో నడుస్తున్న గీతం స్కూలు బస్సు ఊళ్లపాలెం రోడ్డు నుంచి శింగరాయకొండకు వస్తున్న సమయంలో పాత పెట్రోల్ బంకు దగ్గర రోడ్డుపై 40 మంది విద్యార్థులతో స్కూలు బస్సు వెళుతుండగా టిప్పర్ లారీ వెనుక నుంచి రివర్స్ చేస్తున్న సమయం లో బస్సు వెనకవైపు ఢీకొంది. దీంతో బస్సుకు సంబంధించి మూడు అద్దాలు పగిలిపోయాయి. దీంతో ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. వెంటనే విద్యార్థులను తల్లిదండ్రులు ఆటోలో మోటార్ బైక్‌లలో ఇంటికి తీసుకు వెళ్లారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేయకపోవడం గమనార్హం.

ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



కళ్యాణి

ప్లాస్టిక్ వినియోగంతో ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి కళ్యాణి పేర్కొన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర లో భాగంగా దామచర్ల సక్కుబాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో 'బ్యాన్ అండ్ సింగల్ యూస్ ప్లాస్టిక్ 'అనే అంశంపై ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర' కళాశాల అధికార్లు సి. హెచ్. శ్రీనివాసులు, మన్నే శ్రీనివాసులు, కే. వెంకటేశ్వర నాయక్, ఎం.సుధారాణి, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఆదేశాల మేరకు 29వ డివిజన్‌లో టిడిపి సానుభూతిపరుడు మట్టి ఖర్చులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. టిడిపి సానుభూతిపరుడు తిరుమలశెట్టి సీతారామయ్య బుధవారం రాత్రి మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ తరఫున మట్టి ఖర్చులకు రూ. 10 వేలు ఆయన భార్య తిరుమలశెట్టి పద్మకు అందజేశారు. కార్యక్రమంలో 29వ డివిజన్ అధ్యక్షుడు పెద్దిశెట్టి చంద్ర, తెలుగునాడు రాష్ట్ర అంగన్‌వాడీ, డ్వాక్రా కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి బూత్ ఇన్‌చార్జ్ గుంజి విజయలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు: ఎస్పీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోలీ పండగ జరుపుకోవాలని, జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలను ఎస్పి ఏఆర్ దామోదర్ తెలియజేశారు. హెూలీ పండగ రోజు సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరమని, ఎదుటివారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించవద్దని సూచించారు ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, మహిళల పట్ల మర్యాదగా ఉండాలన్నారు. ప్రధాన కూడలి, కాలనీలు, రహదారులపై సిసి కెమెరాలు ఉండటంతో పాటు డ్రోన్లు వినియోగిస్తున్నామన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు, రేపు పోస్టల్ ఇన్సూరెన్స్ మేళా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



జాఫర్ సాదిక్

ఈ నెల 14, 15 తేదీల్లో జిల్లావ్యాప్తంగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ మేళాను జయప్రదం చేయాలని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ మహమ్మద్ జాఫర్ సాదిక్ ఒక ప్రకటనలో కోరారు. ఎంత చిన్న వయసులో బీమా తీసుకుంటే అంత తక్కువ ప్రీమియంతో పాటు ఎక్కువ ప్రయోజనాలు పొందువచ్చున్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పొందవలసిన గ్రాడ్యుయేట్లు వారి పదో తరగతి, డిగ్రీ సర్టిఫికెట్లు అందించాలని పేర్కొ న్నారు. ఎంచుకున్న పాలసీని బట్టి వైద్య పరీ క్షలు పొందవలసి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామీణ పోస్టల్ ఇన్సూరెన్స్ సదుపాయం ఉన్నట్లు తెలిపారు. వివరాలకు దగ్గరలోని పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించాలని కోరారు.

ఈజెయు జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్టు యూనియన్(ఈజెయు) ప్రకాశం జిల్లా నూతన కమిటీ సమావేశం ఒంగోలు ఎంసిఏ భవనంలో గురువారం జరిగింది. జిల్లా అధ్యక్షుడు ఉబ్బా అశోక్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షురాలుగా సిహెచ్ అశోక్,డి. శైలజ, ఎస్‌కె హుమాయున్ బాషా, ప్రధాన కార్యదర్శిగా సూడిదేల ప్రతాప్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డం మారుతి, సహాయ కార్యదర్శిగా మద్దిరాల సాంబశివరావు, సహాయ కార్యదర్శిగా మండ శ్రీనివాసరావు, కోశాధికారిగా కంచర్ల శివ, గౌరవ సలహాదారులు మేకపాటి మాల్యాద్రి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎస్‌కె కాలేషా వలి, పి. శేషు, బొడ్డు శ్రీనివాసరావు, కోరుకొండ సుబ్బారావు, బచ్చు కోటేశ్వరరావు, భైరపనేని శ్రీనివాసరావు, ఈర్ల శ్రీనివాసరావు, సుబ్బయ్యను ప్రకటించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి1 పరిధిలోని విఐపి రోడ్డు పోస్ట్ ఆఫీస్, నిర్మల స్కూల్ విఐపి రోడ్డు 3, 4, 5, లైన్లు, అల్లూరయ్య స్వీట్స్, ఓల్డ్ సుజాతనగర్, వర్మ హెూటల్, హర్షిని డిగ్రీ కాలేజ్ ఏరియాలలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిఇఇ కెవి.పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి రాజీవ్‌నగర్ ఫీడర్‌లో లైను మరమ్మత్తుల కారణంగా, విద్యుత్ లైనుకు అడ్డంగా ఉన్న చెట్టుకొమ్మలు తొలగించటం కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలేవీ.?

- మిల్లర్లకు అమ్మితే సకాలంలో డబ్బులివ్వరు..
- ఆందోళనలో వరి రైతులు



ఆరబోసిన ధాన్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వరి పంట చేతికొస్తే ఆ పంటను అమ్ముకోలేక రైతు అవస్థలు పడుతున్న ఘటనలు ఇక్కడ చోటు చేసుకుంటున్నాయి. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయటం లేదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. మరోపక్క రైతులు మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మితే ఆ డబ్బులు చేతికి వచ్చేసరికి నెలలు పడతాయి. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి..క్వింటా రూ.2200కు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొదలుపెట్టకపోవడంతో పొలంలో చేతికొచ్చిన ధాన్యాన్ని మిల్లర్లకు రైతులు అమ్మేస్తున్నారు. మిల్లర్లు క్వింటా రూ.1350 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. డబ్బులు కూడా ఇప్పుడు లేవని, మూడు నెలలు పడుతుందని మిల్లర్లు చెప్పడంతో పాటు ఇక్కడ మూడు కేజీల తరుగు కింద 60 రూపాయలు, లారీ వద్దకు పొలంలో నుంచి తీసుకొస్తే 40 రూపాయలు, బ్రోకర్లకు 20 రూపాయలు చొప్పున రైతుకు 120 రూపాయలు పోతే ఒక క్వింటాకు రూ.1230 మాత్రమే చేతికి అందుతోంది. అయితే ఒక ఎకరాకు ఖర్చు 30 వేల రూపాయల వరకు పడుతుందని, ఒక ఎకరాకు 25 బస్తాల నుంచి 30 బస్తాలు మాత్రమే దిగుబడి రావటంతో. ఈ లెక్కలు మొత్తం చూస్తే రైతుకు 39వేల రూపాయలు వస్తాయని వాటిలో 30 వేల రూపాయలు పోతే రైతుకు మిగిలేది రూ.9 వేలే అని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ డబ్బులు కూడా అప్పుడే చేతికి రావని, మిల్లర్లు వాళ్లకు ఇష్టం వచ్చినప్పుడు డబ్బులు ఉన్నప్పుడు మాత్రమే ఇస్తామని చెబుతుండటంతో రైతులు కుంగిపోతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తే రైతుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. పొలంలోనే పంటను కొంత పెట్టుకొని.. మరికొంత పంటను కలాల్లో పెట్టుకుని రైతులు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందేమోనని ఆశతో ఎదురుచూస్తున్నారు.

రికవరీపై సిబ్బంది దృష్టి పెట్టాలి

డిఆర్‌డిఎ పీడీ నారాయణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పీడీ నారాయణ

జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ సిబ్బంది రికవరీలపై దష్టి పెట్టాలని జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక టిటిడిసి కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు ఏరియా కోఆర్డినేటర్లు మరియు కమ్యూనిటీ కోఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. డిపియంలు, ఏరియా కోఆర్డినేటర్లు, మండల స్థాయి అధికారులతో తీసుకున్న రుణాలను త్వరితగతిన రికవరీ చేయించి. కొత్త రుణాలు మంజూరు చేయించాలని పేర్కొ న్నారు. ప్రతి 15 రోజులకు ఒక సారి జిల్లా స్థాయిలో సమీక్ష ఉంటుందని, కొత్త రుణాలలో యస్‌సి, యస్‌టి, బిసిలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.

ఆదర్శనీయులు 'జడ శ్రీనివాసులు'

సామాజికవేత్త రంగారెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



నివాళులర్పిస్తున్న దృశ్యం

జిల్లాలోని మారుమూల పల్లె నుండి ఢిల్లీలోని పిఎం కార్యాలయం, విశ్రాంత డిఆర్‌డిఒ అధికారి కావటం వరకు జడ శ్రీనివాసులు చేసిన ప్రయాణం ఎందరికో ఆదర్శనీయమని విద్యావంతుల వేదిక ప్రతినిధి , సామాజికవేత్త సోము రంగారెడ్డి తెలిపారు. ఢిల్లీలోని నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ విభాగ ఉన్నతాధికారిగా పని చేసిన జడ శ్రీనివాసులు జయంతి కార్యక్రమం జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు శ్రీనగర్ కాలనీలోని డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు భవన్‌లో నిర్వహించారు. తొలుత జడ శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు జానుడి సాహితీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆడే రామసుబ్బారావు, రాఘవులు పాల్గొన్నారు.

అధికారులను బాధ్యులు చేయరా.?

కలెక్టర్‌కు సర్పంచుల సంఘం ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో గ్రామ పంచాయితీలలో అవినీతి అక్రమాలకు పర్యవేక్షణ అధికారులను ఎందుకు భాధ్యులను చేయరని కలెక్టర్‌ను సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి ప్రశ్నించారు. గురువారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వ్యక్తులు, వార్డు సభ్యులు ఫిర్యాదుల మేరకు మాత్రమే విచారణలు జరిపి, అవినీతిని లెక్కలు తేల్చుతున్న పంచాయతీ అధికారుల నెలవారీ పర్యవేక్షణలో ఎందుకు అవినీతి చర్యలను గమనించి కట్టడి చేయలేదో కలెక్టర్ గమనించాలన్నారు. సర్పంచులపై కక్షసాధింపు చర్యలు ఆపకపోతే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు.

పారిశుధ్య కార్మికులకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి

- 2020లో ఇచ్చిన జిఓ అమలు చేయాలి
- 17న విజయవాడలో మహాధర్నా
- సిఐటియు జిల్లా నాయకులు తాండవ రంగారావు

ప్రజాశక్తి-దర్శి

గ్రామ పంచాయితీల్లో పారిశుధ్య కార్మికులుగా పనులు చేస్తున్న స్వచ్ఛభారత్, క్లాప్ మిత్రలకు 2020లో ప్రభుత్వం ఇచ్చిన జిఒ ప్రకారం రూ.10వేల నెల వేతనం అమలు చేయాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ వద్ద పంచాయితీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో మహా ధర్నా జరుగుతుందని సిఐటియు జిల్లా నాయకులు తాండవ రంగారావు పేర్కొననారు. ధర్నాకు కార్మికులందరూ తరలి వెళ్ళాలని కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో అలూరి ఇస్సాయిల్ అధ్యక్షతన బుధవారం జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులను 2017లో నియమించి మురికి కాల్వలు, వీధులు శుభ్రం చేయడం, గృహాల వద్ద చెత్తని సేకరించి సంపద కేంద్రాలకు తరలించడం, వీధిలైట్ల పనులు, రోడ్లుపైన చిల్లకంప తొలగింపు తదితర పనులు కార్మికులు చేస్తున్నారని అన్నారు. ప్రజలను రోగాల భారిన పడకుండా గ్రామాల్లో సేవలు అందిస్తున్న వారికి నెలకు రూ.6వేలు వేతనం ఇవ్వడం అన్యాయమని అన్నారు. 2020లో అప్పటి వైసిపి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు తాండవ రంగారావు

ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబరు 142 విడుదల చేసి నెలకు రూ.10వేలు ఇస్తామని ఇచ్చిన జిఓ అమలు చేయకుండా కార్మికులకు ద్రోహం చేసిందని విమర్శించారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా పాలకుల విధానాల్లో ఏమి మార్పు రాలేదని అన్నారు. కార్మిక, ఉద్యోగ, రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని అరోపించారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలను కాపాడారని, వారి సమస్యల పరిష్కారానికి విజయవాడలో జరిగే ధర్నాలో పారిశుధ్య కార్మికులందరూ పాల్గొని జయప్రథం చేయాలని కోరారు. యూనియన్ మండల అధ్యక్షులు చవలం గంగయ్య మాట్లాడుతూ మురికి కూపాల్లో, మలినాల్లో నిత్యం పని చేస్తున్న తమకు వేతనాలు పెంచుతామని జిఓ ఇచ్చి ఐదేళ్లయినా అమలు చేయలేదని, తెలుదేశం, చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడంతో అయినా తమ సమస్యలు పరిష్కారం ఆవుతాయని ఎదురు చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.6వేలు కూడా ప్రతి నెల సక్రమంగా ఇవ్వడం లేదని అన్నారు. పనిముట్లు, రక్షణ పరికరాలు, బూట్లు, గ్లౌజులు, మాస్కులు, సబ్బులు, యూనిఫాం ఇవ్వాలని కోరారు. వారంలో ఒకరోజైన సెలవు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, కనీస వేతనాలు, భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ జరిగే ధర్నాలో కార్మికులంతా పాల్గొని హక్కులు కాపాడుకోవాలని అన్నారు. సమావేశంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఈమని నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, చలమయ్య, బాలగురవయ్య, అనోక్, ఇస్సాక్, విశ్రాంతమ్మ, అంజమ్మ, లక్ష్మీదేవి తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి అదనపు సాయం

ప్రజాశక్తి - దర్శి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణం చేసుకొనుచున్న షెడ్యూల్ కులం, షెడ్యూల్ తెగల, వెనుకబడిన తరగతుల లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేస్తుందని హౌసింగ్ డిఇ నిరీక్షణరావు గురువారం తెలిపారు. గతంలో గృహాలు మంజూరైన లబ్ధిదారులకి గృహాలు, ఆర్ధిక ఇబ్బందుల వలన పూర్తి చేసుకొనలేని, వారికి అదనపు ఆర్థిక సహాయం వలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.


విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్.పురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష రాసేందుకు పెన్నులను సిఎస్ పురం గ్రామానికి చెందిన పఠాన్ కాజా రహంతుల్లా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరన్నీసాబేగం మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు ఎలా రాయాలి అనేదానిపై సలహాలు, సూచనలు ఇచ్చారు. దాత కాజా రహంతుల్లాను అభినందించారు.


కదిరి బాబురావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

'నాట్స్' తెలుగు సంబరాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-సిఎస్.పురం

అమెరికాలోని ఫ్లోరిడా నగరంలో జూలై 4, 5, 6వ తేదీల్లో జరిగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) అధ్యక్షులు మదన్ పాములపాటి ఆహ్వాన పత్రికను శీలంవారిపల్లి గ్రామంలో గురువారం అందజేశారు. నాట్స్ ఆధ్వర్యంలో అమెరికా తెలుగు సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తప్పని సరిగా హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును కోరారు. కార్యక్రమంలో సిఎస్ పురం ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షులు నాయిడు నారాయణ, టీడీపి మండల మాజీ అధ్యక్షులు గ్రంధి హేమ సుందరం, మాజీ ఎంపిటీసి మారం కాశిరెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కదిరి రమణయ్య, చావా వెంకటేశ్వర్లు ఉన్నారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - పీసీపల్లి

ఈనెల 17 నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈఒలు జి సంజీవ్, ఆర్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని ఏడు హైస్కూలతో పాటు కొత్త ఏరువారిపల్లి హైస్కూల్ విద్యార్థులు కూడా పీసీపల్లిలో పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. జడ్పీ హైస్కూల్లో ఏ, బి రెండు సెంటర్లలో 280 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మరో వంద మంది విద్యార్థులు పరిక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. మొత్తం 380 మంది పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు బెంచ్‌పై కూర్చొని వ్రాసే విధంగా సౌకర్యం కల్పించామని అన్నారు. మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామని అన్నారు. నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మొత్తం గురువారం నాటికే సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి


కొర్లమడుగులో మాట్లాడుతున్న ఎఓ బాలకృష్ణనాయక్

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని పెద్ద ఉయ్యాలవాడ, కొర్లమడుగు రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి వి బాలకృష్ణనాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి దాన్యం రైతు సేవ కేంద్రంలో అమ్ముకోవలసినదిగా సూచించారు. రైతులందరూ వ్యవసాయ శాఖ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖలో అమలులో ఉన్న పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా క్షేత్ర సందర్శన జరుగుతుందని తెలిపారు. పంటలపై ఆశించు చీడపీడలు, తెగుళ్ల గురించి క్షేత్ర సందర్శన ద్వారా తెలిపారు. వ్యవసాయ శాఖ అవలంబిస్తున్న పంట నమోదు ద్వారా పంట సాగు చేసిన రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. తద్వారా అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ప్రతికూల పరిస్థితుల్లో పంట నష్టం వాటిల్లినప్పుడు, పంటలకు ఇన్సూరెన్స్ వర్తించాలన్న, రైతు పండించిన పంటలను మార్కెట్లో గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలన్న పంట నమోదు అవసరమని సూచించారు. రబీ పంట కాలంలో పొగకు పంటకు ప్రత్యమ్నాయంగా రైతు సోదరులందరూ సనగ, ఇతర పంటలు సాగుచేయాలని సూచించారు. రైతులు తాము సాగు చేసే ప్రతి పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు డి సునీత, సి మాధురి పాల్గొన్నారు.

తాళ్ళూరు : వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు ఆధ్వర్యంలో తాళ్ళూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలైన వ్యవసాయ సాగు పద్దతులతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. నువ్వు పంట పరిశీలించారు. మేలైన వంగడాల ఎంపికతో ప్రతికూలతలను అధిగమించవచ్చని అన్నారు. కార్యక్రమంలో విఎఎ కె వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న తాళ్ళూరు ఎఓ ప్రసాదరావు

చౌడేశ్వరి అమ్మవారి తిరుణాళ్ల

ప్రజాశక్తి-కొనకనమిట్ల


విద్యుత్ వెలుగులో టిడిపి ప్రభ

మండలంలోని మునగపాడు చౌడేశ్వరి (చౌడమ్మ) అమ్మవారి తిరుణాల గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. మహిళలు పొంగలు పెట్టుకుని మొక్కులు తీర్చుకు న్నారు. రాత్రి ఆరు గంటల నుంచి 12 గంటల వరకు ఆలయం వద్ద భక్తుల రద్దీ పెరిగింది. గుంటూరు జిల్లా, కొనకనమిట్ల, పొదిలి, మార్కాపురం, దర్శి, కురిచేడు, దొనకొండ మండలాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తిరుణాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మునగపాడు, బసాపురం, ఎలిగండ్ల గ్రామాల నుండి వైసిపి, టిడిపి చెందిన ఆరు విద్యుత్ ప్రభలతో పాటు దొనకొండ మండలం తెల్లపాడుకు చెందిన ఒక టిడిపి విద్యుత్ ప్రభ, పాటకచేరీ ఏర్పాటు చేశారు. 25ఏళ్ల తర్వాత తిరునాల్లో ఏడు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభల విద్యుత్ వెలుగుల్లో మునగపాడు గ్రామం గురువారం దగదగ లాడింది. ప్రభలపై ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు, పాట కచేరీలు తిరునాళ్లకు వచ్చిన జనాన్ని అలరింప చేశాయి. ప్రభల వద్ద పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చారు. తిరునాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ పరివేక్షణలో పొదిలి సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాత రాజేంద్రప్రసాద్

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

స్థానిక భవిత పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని పెద్దగోగులపల్లి గ్రామానికి చెందిన ఏలూరు బసవమ్మ వర్థంతి సందర్భంగా ఆమె కుమారుడు రిటైర్డ్ డాక్టర్ ఏలూరి రాజేంద్రప్రసాద్ తన ఆర్థిక సహాయంతో దుప్పట్లు, పండ్లు గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు సహాయ, సహకారాలు అందించడం పట్ల పలువురు ఆయన అభినందించారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

తిరుమల ప్రతిరూపమైన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ అలివేలు మంగా సమేత లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. ఈ నెల 25వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ ఎఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ సేవా కమిటి అధ్యక్షులు కుందురు కాశిరెడ్డి తెలిపారు. 14న ద్వజారోహణ, కళ్యాణోత్సవం, 15న చంద్రవాహనం, 16న వ్యాలీ వాహనం, 17న సిహ వాహనం, 18న హంస వాహనం, 19న శేషవాహనం, 20న హనుమంత వాహనం, 21న గరుడోత్సవం, 22న గజోత్సవం (తిరునాళ్ళ), 23న రథోత్సవం, 24న ఆశ్వీవాహనం, 25న వసంతోత్సవం, చక్ర తీర్థం, ధ్వజ అవరోహణ, కుంభప్రోక్షణతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. గరుడ, గజోత్సవాల నాడు వివిధ సామాజిక వర్గాల సత్రాల్లో అన్నదానం నిర్వహిస్తారని తెలిపారు.


బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన వెంకటేశ్వరాలయం

ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు ఏర్పాటు

మార్కాపురం, పొదిలి, కనిగిరి ఆర్‌టిసి డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతారు. నాగిరెడ్డిపల్లె నుండి 4కిలో మీటర్ల దూరంలోని నంద్యాల, ఒంగోలు రహదారిలోని చినమనగుడండం నుంచి 6కిలో మీటర్ల దూరంలో వెలుగొండ క్షేత్రానికి చేరుకోవచ్చు. ఈ దేవస్థానం కొండ మొదలుకొని తిరుపతి కొండ వరకు వ్యాపించి ఉన్న కొండలను వెలుగొండగా పిలుస్తారు.

ఘనంగా శింగరకొండ తిరునాళ్ల

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి మండల పరిధిలోని శింగరకొండపై వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం తిరునాళ్ల వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండో రోజూ గురువారం స్వామి వారికి నవ కలశ స్థాపన, సుగంధ పరిమళాలతో విశేష అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎస్.కోటిరెడ్డి, ఆలయ అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు. స్వామివారి వార్షిక తిరునాళ్ల సందర్భంగా దేవస్థానం వద్దకు వచ్చి భక్తులకు కొండపైకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. అందుకు పాకనాటి అంజి రెడ్డి, పాకనాటి మధుసూదన్ రెడ్డి సహకరించారు. అద్దంకి చెందిన కొల్లిసీతారామయ్య వారి కుటుంబ సభ్యులు ఉచిత ప్రసాదాలు సమకూర్చారు. శ్రీ ఆంజనేయ మిల్క్ డెయిరీ, సాంబశివ మిల్క్ డెయిరీ, దత్త ముమన్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ వాటర్ ప్యాకెట్లు అందజేశారు.



బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి తుషార్ దూడి

650 మంది పోలీసులతో బందోబస్తు : ఎస్‌పి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్‌పి తుషార్ దూడి తెలిపారు. తిరునాళ్ల బందోబస్తు ఏర్పాట్లను ఎస్‌పి గురువారం స్వయంగా పరిశీలించారు. వాహనాలు మళ్లించే ప్రదేశాలు, పార్కింగ్ ప్రదేశాలు, భక్తులు దర్శనానికి వెళ్లడానికి ప్రవేశ ద్వారం ద్వారా ఏర్పాటు చేసిన క్యూలైన్ లను, పోలీస్ కంట్రోల్ రూమ్, పోలీస్ అవుట్ పోస్ట్ ను పరిశీలించారు. ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లకు సుమారు 2.5 లక్షల నుంచి 3 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగాసుమారు 650 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నలుగురు డిఎస్‌పిలు, 13 మంది సిఐలు, 46 మంది ఎస్ఐలు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేవాలయం చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలలో మొత్తం 70 సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్‌పి మోయిన్, ఎస్‌బి సిఐ నారాయణ, అద్దంకి పట్టణ సిఐ సుబ్బరాజు, రూరల్ సిఐ మల్లికార్జున, ఇంకొల్లు సిఐ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో సెమినార్

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల భౌతిక మరియు రసాయనిక శాస్త్ర శాఖల ఆధ్వర్యంలో పారిశ్రామిక అనువర్తనాలలో కత్రిమ మేధో సాంకేతికతల ఉపయోగం అనే అంశంపై జాతీయ స్థాయిలో గురువారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా లోవా యూనివర్సిటీ, యుఎస్ఎ రీసెర్చ్ అసోసియేట్ మరియు వీట్ ఏపీ యూనివర్సిటీ ప్రొఫెసర్ మొరు సత్యనారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమెడికల్ సెన్సార్స్ మరియు నానో నిర్మిత రసాయన పదార్థాలలో కత్రిమ మేధస్సు యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. మరో ప్రధాన వక్త విట్ అమరావతి ప్రొఫెసర్ వింట సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ సమకాలీన క్వాంటం భౌతిక శాస్త్రంలో కత్రిమ మేధస్సు తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పుల గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి కార్యక్రమ నిర్వాహకులకు మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారుశీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికష్ణ, భౌతిక శాస్త్ర శాఖాధిపతి డాక్టర్ పంచుమర్తి శ్రీనివాసరావు, రసాయన శాస్త్ర శాఖాధిపతి రాచేటి ప్రసన్నబాబు, కళాశాల అకడెమిక్ డైరెక్టర్ వి. వేంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ పి. వెంకటనారాయణ, ఆఫీసు సూపరింటెండెంట్ అమరేశ్ రెడ్డి, భౌతిక మరియు రసాయన శాఖల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ముఖ్యఅతిథి సత్యనారాయణను సన్మానిస్తున్న అధ్యాపకులు



మాట్లాడుతున్న జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య

‘ఆదరణ-3’ పై సమీక్ష

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఆదరణ-3 పథకం ద్వారా అర్హత కలిగిన కుల వృత్తిదారులకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం పనిముట్లు అందజేస్తున్నట్లు జడ్‌పిటి నర్రా సుబ్బయ్య అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎన్.నాగలక్ష్మి అధ్యక్షతన వివిధ కుల వత్తి సంఘాల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ గతంలో ఆదరణ-2 పథకం కింద అందజేసిన పనిముట్లు, వాటి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు.ప్రస్తుతం అవసరమైన పనిముట్లు వాటి నాణ్యత, కంపెనీ వివరాలు గురించి చర్చించి వారి అభిప్రాయాలను సేకరించారు. ఆదరణ-3 పథకం ద్వారా అందించే పనిముట్లు సాయంతో ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాజర్ ఖాన్, కుల వృత్తి సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భట్టిప్రోలు లోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి రథోత్సం గురువారం వైభవం నిర్వహించారు. రథోత్సవంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగి వారిలో ఉత్సాహాన్ని నింపారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భట్టిప్రోలు ఎస్ఐ శివయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ట్రస్టు అధ్యక్షుడు లక్ష్మీకాంతారావు, సభ్యులు, మరియు దేవాదాయ శాఖ ఇన్‌ఛార్జి ఇఒ కుమార్ బాబు, పద్మశాలీయ బహుత్మ సంఘం అధ్యక్షుడు బట్టు మల్లికార్జునరావు, కార్యదర్శి ఎం. సత్యనారాయణ, జడ్‌పిటిసి తిరువీధులు ఉదయ్ భాస్కరి తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

ఉచితంగా మజ్జిగ పంపిణీ

శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి రథోత్సవం సందర్భంగా వాసవీ క్లబ్ మరియు వాసవీ కుబేర వనిత క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు బూర్లె వెంకట చంద్రశేఖర రావు , కుబేర వనిత క్లబ్ అధ్యక్షులు మద్దుల లక్ష్మీప్రియ , జోన్ చైర్మన్ బూర్లె సుబ్బారావు , బొలిశెట్టి శ్రీనివాసరావు , తూనుగుంట్ల ఈశ్వర బాబు , ఐపిసి చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు, శనగపల్లి శ్రీనివాసరావు , బూర్లె విజయ్ కుమార్ , బూర్లె రోజా రాణి పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న వాసవీ కుబేర, వనిత క్లబ్ సభ్యులు



వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

వాహనాల తనిఖీ


ప్రజాశక్తి- చీరాల

తమ భద్రత తో పాటు ఇతర వాహన దారుల భద్రతను కూడా దష్టిలో ఉంచుకొని ప్రతి డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి. రామ కష్ణా రెడ్డి తెలిపారు. జిల్లా రవాణా అధికారి టికె. పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు చీరాల బైపాస్ రోడ్డులో గురువారం వాహనాలను తనిఖీ చేశారు. టార్పాలిన్ పట్ట లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాలను అదుపులోకి తీసుకొని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు సహకరించాలని వాహన యజమానులకు సూచించారు. ప్రతి డ్రైవర్ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవి నాయక్, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రభుత్వ పాఠశాలల రికార్డుల నిర్వహణ పక్కగా ఉండాలని ఎంఇఒలు ఆర్.శోభా చంద్, జి.శేషు గోపాలం తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని నక్షత్రనగర్, శారద నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణ రిజిస్ట్రర్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సభ్యులు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ నియామకం

ప్రజాశక్తి - నగరం

స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీని గురువారం రాష్ట్ర రెవెన్యూశాఖ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి కార్యాలయం ప్రకటించింది. కమిటీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నియమితులయ్యారు. కన్వీనర్‌గా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. రత్నకుమారి, సభ్యులుగా ఉప్పల వెంకట సుబ్బారావు, సోమారౌతు శ్రీనివాసరావు,న ఎస్. రాజశేఖరరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక అధికారి బి.శ్రీనివాసరావు, ఎంపిడిఒ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధికి తమ కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

కనపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని కనపర్తిలో జిల్లా పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లేక రైతులు తక్కువ ధరకు పంటను అమ్ముకుంటున్న విషయం సిపిఎం ప్రజాచైతన్య యాత్రలో వెలుగుచూసింది. దీనిపై బుధవారం నాడు 'ప్రజాశక్తి'లో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. కనపర్తిలో గురువారం నాడు కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ-క్రాప్ చేసిన ప్రతి రైతు ఎకరానికి 29 క్వింటాళ్ల వరకు అమ్ముకోవచ్చని అధికారులు తెలిపారు. సాధారణ రకం క్వింటా రూ.2300, ఫైన్ రకం రూ.2320 చొప్పున కొనుగోలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టుబాకో గ్రోయర్ కోఆపరేటివ్ పర్సన్ ఇన్‌ఛార్జి బి.శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి పి.వెంకట్రావు, హరనాథ్, రైతులు పాల్గొన్నారు.

గృహనిర్మాణ లక్ష్యాలను చేరుకొనేందుకు కృషి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పక్కాగృహాల నిర్మాణాలలో ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. 2019 నుండి 2024 మధ్యకాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు గృహాలు మంజూరై వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి వారికి ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని కలెక్టర్ తెలిపారు. సచివాలయ సిబ్బంది జి ఎస్ డబ్ల్యు ఎస్ వారీగా 16,085 మంది లబ్ధిదారుల గృహాలకు వెళ్లి వారితో సంప్రదించి వారి గృహాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం గురించి వారికి తెలిపి వారిలో చైతన్యం తీసుకు వచ్చి, గృహాల నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం 2025 మే నెల నాటికి 8,299 ఇళ్ల పూర్తికి జిల్లాకు లక్ష్యంగా ఇచ్చిందన్నారు. గృహ నిర్మాణాల పర్యవేక్షణపై నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్‌ను నియమించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వై వెంకటేశ్వరరావు, ఈఇలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

బర్లీ పొగాకుకు ధర ఏదీ.?

సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ చుండూరు రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బర్లీ పొగాకు గిట్టుబాటు ధర కల్పించే దిశగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పొగాకు బోర్డు సభ్యులు, సంయుక్త కిషన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండురురంగారావు డిమాండ్ చేశారు. బర్లీ పొగాకు ధరలు గణనీయంగా పడిపోయాయని,గత సంవత్సరంతో పోలిస్తే సగానికి సగం తగ్గిన ధరలతో బర్లీ పొగాకు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని గురువారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బర్లీ పొగాకు (బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ) సాగు గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పొగాకు సాగు బాపట్ల, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలలో విస్తృతంగా సాగు అవుతుందన్నారు. రాష్ట్రంలో బర్లీ పొగాకు సాగుకు ప్రధాన కారణం ఈ పొగాకును సిగరెట్ల తయారీలో ఉపయోగించటమని పేర్కొన్నారు, గత కొన్ని సంవత్సరాలుగా వర్జీనియా ఫ్లూ క్యూరిడ్ పొగాకు ఉత్పత్తి పలుదేశాల్లో వాతావరణ మార్పుల కారణంగా తీవ్రంగా తగ్గటం ప్రధాన కారణమన్నారు. దీంతో సిగరెట్ తయారీదారులు బర్లీ పొగాకు ద్వారా ఈ తగ్గుదల నుండి బయటపడే క్రమంలో అనూహ్య ధర ఇచ్చారన్నారు. ఈ కారణంగా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారన్నారు. నేడు ధరలు రాక, పెట్టిన పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎకరా బర్లీ పొగాకు సాగుకు రూ.1.50 లక్షలు ఖర్చయిందని, ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, వాతావరణం కారణంగా, తూకం రావడం లేదని, సాగు సమయంలో ప్రోత్సహించిన వ్యాపారులు ఇప్పుడు మాట మార్చి కావలసిన దానికంటే చాలా ఎక్కువ ఉత్పత్తి జరిగిందని, అందుచేత తొందరపడి అధిక ధరలకు కొనుగోలు చేయవలసిన పరిస్థితి లేదని చెబుతూ రైతులను మభ్యపెడుతున్నట్లు ఆరోపించారు. గత ఏడాది అడుగు బర్లీ పొగాకును క్వింటా రూ.15 వేలు మేర కొనుగోలు చేశారని, అయితే అదే పొగాకును ఈ ఏడాది రూ.3 వేలుకు మించి అడగటం లేదన్నారు. మధ్య వరస బర్లీ పొగాకును గత ఏడాది రూ.17 వేలు మేర కొనుగోలు చేశారన్నారు. అయితే ఈ పొగాకు అమ్మకాలు ఇంకా ప్రారంభం కావలసి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలుగజేసుకొని బర్లీ పొగాకుకు గిట్టుబాటు ధరలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. బర్లీ పొగాకు ధరలపై శాసనసభలో ఎమ్మెల్యేలు ప్రస్తావించి రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.

స్వచ్ఛాంధ్ర ద్వారా పరిశుభ్రత

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో పర్యావరణాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఉద్గారాలను పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, విక్రయాలను సైతం అరికట్టాలన్నారు. కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఈనెల 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తా న్నారు. ఇందుకోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయలు మార్కెట్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, సీపీఓ కె శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.



మొల్లమాంబకు నివాళులర్పిస్తున్న కలెక్టర్

సామాన్యులను ఆకట్టుకునేలా 'మొల్ల రామాయణం'..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సామాన్య ప్రజలను ఆకట్టుకునే విధంగా మొల్ల రామాయణాన్ని రచించారని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కవయిత్రి ఎ.మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా వెనుకబడిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల,జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జి దేవదత్తు, జిల్లా పౌర సంబంధాల అధికారి మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు తీర్చాలి

- ప్రజా చైతన్య యాత్రలో స్థానికుల వినతి
- సమస్యల పరిష్కారానికి ప్రజలు కలిసి రావాలి
- సిపిఎం నగర కమిటీ



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

శిథిలావస్థకు చేరిన ఫిల్టర్ బెడ్ మార్చి తాగునీటి కష్టాలు తీర్చాలని పుర ప్రజలు విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థకు చేరిన ఫిల్టర్ బెడ్ ప్రమాదకరంగా మారిందని, దాని స్థానంలో కొత్త ఫిల్టర్ బెడ్ నిర్మించాలని, ఏడేళ్ల క్రితం మంజూరు చేసిన టిడ్కో గృహాలు కేటాయించలేదని, తాగునీటి సమస్య,డ్రైనేజ్ వంటి సమస్యలతో పాటు విద్యుత్ ఛార్జీలు పెనుభారంగా మారాయని పుర ప్రజలు ఏకరువు పెట్టారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆ బృందం గురువారం నాడు రాజాపానగల్ రోడ్డు, గద్దలగుంట, మామిడిపాలెం, సీతారాంపురం, జకరయ్య కాలనీ, యానాది కాలనీ, కొండమిట్ట ప్రాంతాల్లో పర్యటించింది. ఒంగోలు నగరానికి సగం మంది జనాభాకు మంచినీటి సరఫరా చేసే కొండమిట్ట ఫిల్టర్ బెడ్ 1968లో నిర్మాణం చేపట్టారు. సుమారు 57 సంవత్సరాలు పూర్తయి స్లాబు, పిల్లర్లు కూడా పగిలిపోయి ఎప్పుడు కూలిపోతుందో అనే ఆందోళనతో ఉన్నామని స్థానికులు పేర్కొన్నారు. తక్షణమే నగరపాలక సంస్థ ఫిల్టర్ బెడ్ మరమ్మతులు చేయడానికి నిధులు వెచ్చించి.. తక్షణ చర్యలు చేపట్టాలని, అదే స్థలంలో మరొక ఫిల్టర్ బెడ్డు ఏర్పాటు చేయాలన్నారు ఈ ప్రాంతాల్లో తాగునీరు దుర్వాసనతో వస్తున్నాయని స్థానికులు తెలిపారు. టిడ్కో ఇళ్లు మంజూరు చేసి 7, 8 ఏళ్లు కావస్తున్నప్పటికీ ఇప్పటికీ తమకు కేటాయించలేదని స్థానికులు చెప్పారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలతో కరెంటు బిల్లులు చెల్లించలేకపోతున్నామన్నారు. మురుగు తొలగించినందున మురుగు పేరుకుపోయి, దుర్వాసన రావడంతో పాటు దోమలు బెడద తీవ్రంగా ఉందన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా మురుగు తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. కరెంట్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను గుర్తించి ప్రజల చైతన్యవంతులను చేసేందుకు తాము ఈ కార్యక్రమం చేపట్టామని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని, ప్రజలు తమ వెంట కలిసి రావాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.రఘురాం, నగర నాయకులు బివి.రావు, హుస్సేన్, టి.మహేష్, షేక్ అమీర్, వినోద్ పాల్గొన్నారు.

అదనపు ఆర్థిక సాయంపై

అవగాహన కల్పించండి: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు కల్పిస్తూ అదనపు సాయంగా రూ.50 వేల నుండి ఒక లక్ష రూపాయలు మంజూరు చేస్తుండటంతో క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరగా ఇల్లు నిర్మించుకునేలా దృష్టి సారించాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి, గృహ నిర్మాణాల పురోగతి, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అమలు, ఐజిఓటి కర్మయోగి వెబ్ పోర్టల్ నిర్వహణ వంటి అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా, జిల్లాలో 2029 నాటికి "అందరికీ గృహనిర్మాణం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, బిసి లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్‌టి లబ్ధిదారులకు 75 వేలు, పివిజిటి చెంచు లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంస్థాగత నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణలు ఇచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐ జి ఓ టి కర్మయోగి వెబ్ పోర్టల్ కు రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానమైందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో సిఎఫ్‌ఎంఎస్‌ఐడి ఉన్న ప్రతి ఉద్యోగికి శిక్షణ ఇవ్వడమే ప్రధాన ఉద్దేశ్యమని, ప్రతి ఉద్యోగి ఈ ప్రక్రియ ద్వారా విధిగా శిక్షణ పొందాల్సి ఉందన్నారు. కాన్ఫరెన్స్‌లో జడ్పీ సిఇఓ బి. చిరంజీవి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాధికారి శ్రీనివాస రావు, డిపిఓ జి.వెంకటనాయుడు, డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్, సిపిఓ డి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాస రావు, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.

ద్వితీయ వర్ధంతి



ప్రేమానురాగాలతో మా అందరికి వెలుగు నిచ్చి... మీరు భౌతికంగా మా మధ్య లేకపోయినా. మా అందరి హృదయాలలో ఎల్లప్పుడూ మెదులుతూ ఉంటారు. మమ్మలను విడిచి వెళ్ళి రెండు సంవత్సరాలు గడిచిన ఇంకా మా మదిలో మీరే నిండి యున్నారు. శోకతప్త హృదయాలతో మీకు ఇవే మా హృదయపూర్వక ఘన నివాళులు.. మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ.శే శ్రీమతి సరికొండ లక్ష్మీ గారు

జననం : 01-01-1965 మరణం : 14-03-2023.

బైటమంజులూరు, జె పంగులూరు, బాపట్ల జిల్లా

భర్త : సరికొండ అప్పలరాజు, రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్

కుమారుడు : సునీల్‌కుమార్ (గవాస్కర్‌రాజు)

కోడలు : జయలక్ష్మీదేవి

కూమార్తె - అల్లుడు : సిహెచ్.ఉషారాణి - రవిచంద్రశేఖర్‌రాజు

మరియు మనుమళ్ళు మనవరాండ్రు